Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12


మంగళవారం, 1 ఏప్రిల్, 2025



## ఫిలిప్పీన్స్‌కు మన బియ్యం

2 లో

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



### నాడు భూములు అమ్మొద్దన్నవ్.. నువ్వు చేస్తోందేంటి రేవంత్?: కేటీఆర్

### విద్యార్థినుల జుట్టు పట్టి లాక్కెళ్తారా?.. మానవత్వం లేదా?: బండి

### పోలీసుల తీరు గర్హనీయం .. ఖండించిన విద్యార్థి యువజన సంఘాలు

కంచ గచ్చిబౌలి భూములు

# మావే.. కాదు మావే..

సర్కార్..

హెచ్‌సీయూ

**బదులుగా గోపనపల్లిలో 397 ఎకరాలు హెచ్‌సీయూకిచ్చిన సర్కారు**

**అప్పట్లోనే ఐఎంజీకి.. న్యాయ వివాదాలు.. ప్రభుత్వ భూములేనన్న సుప్రీం**

**534 ఎకరాలను 2004లోనే సర్కారుకు స్వాధీనం చేసిన వర్సిటీ**

**తర్వాత ఆ భూములు టీజీఐఐసీకి.. స్వాధీనం చేసుకోవాలని సూచన**

**వెనక్కి తీసుకోవాలంటే కమిటీ ఆమోదం తప్పనిసరి: వర్సిటీ రిజిస్ట్రార్**

**వర్సిటీ రిజిస్ట్రార్ సమ్మతితో నిరుడు సర్వే.. హద్దుల గుర్తింపు: ప్రభుత్వం**

**టీజీఐఐసీ చెప్పేదంతా అబద్ధం.. సర్వే జరగలే.. హద్దులూ గుర్తించలే**

**హైదరాబాద్, రాయదుర్గం, మార్చి 31:** ప్రభుత్వం వేలం వేయాలనుకుంటున్న కంచ గచ్చిబౌలి భూములపై రగడ కొనసాగుతోంది! రాత్రి పగలు తేడా లేకుండా దాదాపు 50 ఎక్స్‌కవేటర్లతో ఆ భూములను చదును చేసే కార్యక్రమాన్ని సర్కారు ముమ్మరంగా చేస్తుంటే.. ఆ భూములు వర్సిటీవేనని, వాటిని తమకు అప్పగించాలంటూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు ఆందోళన తీవ్రం చేస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకూ చదును చేసే కార్యక్రమాలను అడ్డుకున్న విద్యార్థులు.. సోమవారం వివిధ రాజకీయ పార్టీలను ఆశ్రయించారు. వారికి బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు మద్దతు పలికాయి. వేలాన్ని ప్రభుత్వం వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే, ఆ భూములు ప్రభుత్వానివేనంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. సోమవారం ఉదయం, సాయంత్రం రెండు ప్రకటనలను విడు దల చేసింది. ప్రస్తుతం వివాదం నెలకొన్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కారు 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) విడుదల చేసింది. అయితే, కంచ గచ్చి బౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఖండించారు. దీంతో, ఇప్పుడు ఈ అంశం చర్చనీయంగా మారింది.

**హెచ్‌సీయూ భూమి అంగుళం కూడా లేదు**

కంచ గచ్చిబౌలిలో వేలానికి ప్రతిపాదించిన 400 ఎకరాల్లో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ (హెచ్‌సీయూ) భూమి లేదని.. ఆ భూమిపై పూర్తి యాజమాన్య హక్కు తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినా.. కొంత మంది రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారులు స్వప్రయోజనాల కోసం విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించింది. ఆ భూమికి యజమాని ప్రభుత్వమేనని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేసింది. దానిపై ఎలాంటి వివాదానికి పాల్పడినా కోర్టు ధిక్కరణ - మిగతా 2వ పేజీలో






## మహిళా నక్సల్ రేణుక మృతి

- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌లో ఎదురు కాల్పులు
- మృతురాలి స్వస్థలం జనగామ జిల్లా కడవెండి
- మృతురాలు తల మీద నాలుగు రాష్ట్రాల్లో రూ. కోటి రివార్డు!
- మావోయిస్టు పత్రికకు సంపాదకురాలిగా రేణుక

**చర్ల, జనగామ, 31:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌లో సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) సభ్యురాలు రేణుక అలియాస్ దమయంతి అలియాస్ భాను ప్రాణాలు కోల్పోయింది. మృతి చెందిన మహిళా మావోయిస్టుది ఉమ్మడి వరంగల్‌లోని జనగామ జిల్లా. భద్రతా దళాలు, డీఆర్‌జీ పోలీసులు యాంటీమావోయిస్టు ఆపరేషన్ నిర్వహిస్తుండగా.. మావోయిస్టులు సిబ్బందికి కాల్పులు చోటు చేసుకున్నాయి. ఎదురు కాల్పుల్లో చనిపోయిన మహిళా - మిగతా 2వ పేజీలో



# హైదరాబాద్‌కు వాన్‌గార్డ్

**ఏఐ, డేటా అనాలసిస్, మొబైల్ టెక్నాలజీ సెంటర్**

**ఈ ఏడాది చివరినాటికి ప్రారంభం..**

**నాలుగేండ్లలో 2,300 ఉద్యోగ అవకాశాలు**

**ముఖ్యమంత్రితో వాన్‌గార్డ్ బృందం భేటీ**

**హైదరాబాద్, మార్చి 31:** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్‌గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశే షం. వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం సోమవా రం బంజారాహిల్స్‌లోని సీఎం నివాసం లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీ వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందంతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముం దుకు రావటం ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జీసీసీ గ మ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పా రు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచస్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగయ్యేందుకు దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. ఈ భేటీ అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియ మించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది.

## హెచ్‌సీఏ, ఎస్‌ఆర్‌హెచ్ వివాదం.. సీఎం సీరియస్

- విజిలెన్స్ విచారణకు ఆదేశం.. విచారణాధికారిగా కొత్తకోట
- ఎస్‌ఆర్‌హెచ్‌ను వేధిస్తే సహించేది లేదని సీఎం హెచ్చరిక

2వ పేజీలో

## బీసీలతో పెట్టుకుంటే.. ఖేల్ ఖతం!

**కేంద్రంతో అమీతుమీకే ఢిల్లీకి: బీసీ సంఘాల నేత జాజుల శ్రీనివాస్‌గౌడ్**



**హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 31:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి బీసీల మన్నన లు పొందాలని.. లేదూ, బీసీలతో పెట్టుకుంటే ఖేల్ ఖతం దుకాణం బంద్ అవు తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వంతో అమీతుమీ తేల్చుకునేందుకే జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపడుతున్నామని, ఢిల్లీ పాలకుల మెడలు వంచి బీసీ బిల్లును సాధించుకుంటామని చెప్పారు. విద్య, ఉపాధి, రాజకీ య రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతూ తెలంగాణ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఇందుకు ఏప్రిల్ 2న ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన బీసీల పోరుగర్జన మహాధర్నాకు రాష్ట్రం నుంచి ప్రత్యేక రైలులో బీసీ సంక్షేమ - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 1 ఏప్రిల్, 2025

# మహిళా నక్సల్ రేణుక మృతి

(మొదటి పేజీ తరువాయి)

మావోయిస్టు తల మీద ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో కలిపి రూ. కోటి రివార్డు ఉన్నట్లు తెలుస్తోంది. సంఘటనా స్థలం నుంచి, మృ తదేహంతో పాటు ఇన్సాస్ రైఫిల్, మందుగుండు సామగ్రి, రోజువారీగా ఉపయోగించే వస్తువులను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎదురుకాల్పుల్లో మృతి చెందిన రేణుక 35 ఏండ్ల కిందట దళంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆమె మృతిని ఎస్పీ గౌరవ్ రాయ్ ధ్రువీకరించారు. న్యాయశాస్త్రంలో పట్టా పొందిన రేణుక తిరు పతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ, మహిళా సంఘంలో కూడా చురుగ్గా పాల్గొనేది.

### మాజీ హోం మంత్రిని మట్టుబెట్టిన రేణుక!

ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు నాయకురాలు రేణుక భువనగిరి ఎమ్మెల్యే, మాజీ హోంమంత్రి మాధవ రెడ్డి హత్యకు వ్యూహరచన చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. మావోయిస్టు అగ్రనేత పటేల్ సుధాకర్ రెడ్డితో కలిసి ఆనాటి దాడిలో ప్రధానపాత్ర పోషించినట్టు తెలుస్తోంది. ఘట్కేసర్ బ్రిడ్జిపై మందుపాతర పేల్చి మా వోయిస్టులు మాధవ రెడ్డిని బలిగొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబా బు మీద అలిపిరిలో జరిగిన దాడి అనంతరం రేణుక మావోయిస్టు పార్టీలోకి పూర్తి స్థాయి కార్యకర్తగా వెళ్లినట్టు సమాచారం. మావోయిస్టు పార్టీలోకి వెళ్లిన అనంతరం ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డిని వివాహం చేసుకున్న రేణుక.. సంతోష్ రెడ్డి ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరిగా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మావోయిస్టు పత్రిక ప్రభాత్‌కు ఆమె సంపా దకురాలిగా కూడా చేశారు. అంతే కాకుండా 2020 లో సెంట్రల్ రీజనల్ బ్యూరో ప్రెస్ టీమ్ ఇంచార్జిగా కూడా విధులు నిర్వర్తించారు. 2010లో నల్లమల అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అప్పారావు మరణించాడు.

# బీసీలతో పెట్టుకుంటే.. ఖేల్ ఖతం!

(మొదటి పేజీ తరువాయి)

సంఘం, ఇతర బీసీ సంఘాల నేతలు వందలాదిగా తరలి వెళ్లారు. సోమవారం ఉదయం 10గంటలకు చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో ఆ ప్రత్యేక రైలును బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2న ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద జరిగే మహాధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు, పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం ఉన్న 26పార్టీల అధ్యక్షులను ఆహ్వానించామని చెప్పారు.

### మరో మండల్ ఉద్యమం చేస్తాం..

తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ మద్దతిచ్చిందని, కేంద్రంలో ద్వంద్వ విధానాలు అవలంబిస్తోందని శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. బీసీలు నిప్పు లాంటోళ్లని వారితో పెట్టుకుంటే ఢిల్లీ పాలకుల మెడలు వంచేందుకు జైత్రయాత్ర మొదలు పెడతామని హెచ్చరించారు. ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నా ఆరంభం మాత్రమేనన్నారు. బీసీల బిల్లు ఎందుకు ఆమోదించరని, వాళ్ల ఓట్లు అవసరం లేదా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ సభ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.


# పర్యావరణ విధ్వంసం ఆపండి

**సర్కారు చర్యలను ఖండిస్తున్నాం: కిషన్‌రెడ్డి**

**ప్రకృతికి నష్ట కలిగించొద్దు: కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**అవసరమైతే ప్రత్యక్ష కార్యచరణ చేపడతాం: ఈటల**





**హైదరాబాద్, మార్చి 31:** హెచ్‌సీయూలో పర్యావరణ విధ్వంసాన్ని నిలిపివేయాలని కేంద్ర, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని వేలం వేసేందుకు కాంగ్రెస్ సర్కారు తీసుకున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాల గొంతునొక్కడం, విద్యార్థుల ఆందోళనను క్రూరంగా అణిచివేయడం, పచ్చదనాన్ని, జీవవైవిధ్యాన్ని విధ్వంసం చేయడం, నిధుల కోసం హైదరాబాద్ పర్యావరణాన్ని పణంగా పెట్టడం.. ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్ణయం ఇక్కడి జీవవైవిధ్యానికి గొడ్డలిపెట్టుగా మారిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌కు ఆక్సీజన్ అందిస్తున్న ఈ ప్రాంతపు అటవీసంపదను, జీవవైవిధ్యాన్ని కాపాడాలని 'ఎక్స్' వేదికగా కోరారు. కాగా, హెచ్‌సీయూ.. తెలంగాణకే తలమానికమని, కొన్ని వేలమంది నిష్ణాతులను తీర్చిదిద్దిందని ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ భూములు అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో అప్పులు కట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. "హైదరాబాద్ లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారింది. రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో తెలియడం లేదు. విద్యార్థులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. యూనివర్శిటీ భూముల్లో ఎన్నో వనరులు ఉన్నాయని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ భూమి అయినప్పటికీ... ప్రకృతికి నష్టం కలిగించే చర్యలు తీసుకోవడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా బీజేపీ నిజమైన పోరాటం చేస్తుందని చెప్పారు.

# ఫిలిప్పీన్స్‌కు మన బియ్యం

**కాకినాడ పోర్టు నుంచి బయలుదేరిన నౌక**

**జెండా ఊపి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**8 లక్షల టన్నుల ఒప్పందంలో మొదటి విడతగా 12,500 టన్నుల తరలింపు**

**హైదరాబాద్, మార్చి 31:** తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్ కు బియ్యం ఎగుమతి ప్రారంభమైంది. మొత్తం 8 లక్షల టన్నుల ఎంటీ యూ 1010 రకం ముడి బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు ఫిలిప్పీన్స్‌తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకోగా.. మొదటి విడతగా 12,500 టన్నుల బియ్యాన్ని పంపించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఏపీలోని కాకినాడ పోర్ట్ నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం తీసుకెళ్తున్న నౌకను జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. ఇతర దే శాలకు కూడా బి య్యం ఎగుమతి చే సేందుకు తెలంగాణ ప్రభుత్వం సంప్రదింపులు జ రుపుతున్నదని పేర్కొన్నారు. ఈ ఏ డాదిలో తెలంగాణలో 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన దానికంటే ఎక్కువగా ధాన్యం ఉత్పత్తి అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ నుంచి సీఎంఆర్ ధరను స్వీకరించడంలో జాప్యం చేయడం వల్ల వడ్డీ చెల్లింపులపై ఆర్థిక ఎదుర్కొంటున్నామని తెలిపారు.

# మావే.. కాదు మావే..



(మొదటి పేజీ తరువాయి)

కిందకు వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీఐఐసీ), విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో చేపట్టిన సర్వేలో అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (సెంట్రల్ యూనివర్సిటీ)ది కాదని తేలిందని తేల్చి చెప్పింది. ఆ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఎలాంటి చెరువులూ లేవని, అక్కడ ఉన్న రాళ్ల రూపాలను సంరక్షిస్తామని తెలిపింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలోనూ స్థానిక సుస్థిరాభివృద్ధికి, పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఈ భూముల వ్యవహారాన్ని వక్రీకరిస్తున్న విషయం టీజీఐఐసీ దృష్టికి వచ్చిన నేపథ్యంలో వాస్తవాలు ప్రజల ముందు పెడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వం, టీజీఐఐసీ విడుదల చేసిన ప్రకటనల ప్రకారం.. కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లోని 534 ఎకరాల 28 గుంటల భూమిని హెచ్‌సీయూ శేరిలింగంపల్లి మండల కార్యాలయానికి స్వాధీనం చేసింది. ఈ మేరకు 2004 జనవరి 31న ఉత్తర్వులు (5763/ఎల్‌సీఐ/2003) జారీ చేసింది. అప్పటి శేరిలింగంపల్లి మండల అదనపు గిర్దావర్ ఆధ్వర్యంలో ఈ బదలాయింపు జరిగింది. దీనిపై అప్పటి రిజిస్ట్రార్ వై.నర్సింహులు, శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారి సంతకాలు చేశారు. దీనికి బదులుగా శేరిలింగంపల్లి మండలం గోపన్నపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 36లో 191 ఎకరాల 36 గుంటలు, సర్వే నంబరు 37లోని 205 ఎకరాల 20 గుంటలు... మొత్తం 397 ఎకరాల 16 గంటల ప్రభుత్వ భూమిని అదే రోజు యూనివర్సిటీకి బదిలీ చేయడం జరిగింది. దీనిపై కూడా అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ వై.నర్సింహులు, శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారి సంతకాలు చేశారు. అప్పుడే యూనివర్సిటీకి భూమిని బదలాయించినందున... ఇప్పుడు సర్వే నంబర్ 25లో వర్సిటీకి భూమి ఉందని వాదించడం సరైంది కాదని తెలిపింది.

### సర్వే నిర్వహించలేదు: రిజిస్ట్రార్

కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్ ఖండించారు. ప్రభుత్వ వాదన నేపథ్యంలో సోమవారమే ఆయన ప్రకటన విడుదల చేశారు. "2024 జూలైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదు. ఇప్పటి వరకు భూమి ఎలా ఉందనే దానిపై ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారు. హద్దులకు అంగీకరించినట్లు టీజీఐఐసీ చేసిన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటి వరకు భూమికి హద్దులు గుర్తించలేదు. దీనిపై హెచ్‌సీయూకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఆ భూమిని వర్సిటీకే ఇవ్వాలని చాలాకాలంగా కోరుతున్నాం. భూమిని కేటాయించడంతోపాటు పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మరోసారి ప్రభుత్వాన్ని కోరతాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. టీజీఐఐసీ అధికారులు చెప్పేదాంట్లో వాస్తవం లేదని, ఒక్కసారి విశ్వ విద్యాలయానికి కేటాయించిన భూమిని తిరిగి వెనక్కి తీసుకోవాలంటే విశ్వవిద్యాలయ కమిటీ ఆమోదం పొందాల్సి ఉంటుందని, ఇప్పటి వరకు అలాంటిది ఏమీ జరగలేదని స్పష్టం చేశారు. చట్టం 13లోని క్లాజ్(9) ప్రకారం రాష్ట్రపతి నియమించిన విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక మండలి ఉంటుందని, దాని అనుమతితో ఈ ప్రక్రియ జరగాల్సి ఉంటుందని తెలిపారు. కానీ, ఈ భూమి విషయంలో అలాంటిది ఏమీ జరగలేదని పేర్కొన్నారు.

### 50 ఎకరాల్లో పొదల తొలగింపు

కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు, పొదలను టీజీఐఐసీ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య దాదాపు 50



ఎక్స్‌కవేటర్లతో తొలగించారు. రాళ్ల రప్పలను చదును చేశారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకూ నిరంతరాయంగా పనులు కొనసాగించారు. ఆదివారం ఉదయం ఈ పనులను విద్యార్థులు అడ్డుకున్నారు. దాంతో పోలీసులు, విద్యార్థుల మధ్య జరిగిన తోపులాటతో క్యాంప్‌సలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. భూమి వద్దకు విద్యార్థులు ఎవరూ వెళ్లకుండా రోడ్డు మధ్యలో బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసుల బలగాలు అడ్డుకుంటున్నాయి. ఆదివారం రాత్రి వాహనాల లైట్ల సాయంతోనే టీజీఐఐసీ అ?ధికారులు చెట్ల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సాయంత్రం వరకూ పనులు కొనసాగాయి. మొత్తంమీద 50 ఎకరాల వరకూ చదును చేసినట్లు చెబుతున్నారు. టీజీఐఐసీ అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. అయితే, సోమవారం రాత్రి పనులు జరగలేదు. కానీ, మరిన్ని ఎక్స్‌కవేటర్లను అక్కడికి తీసుకొస్తున్నట్లు కొన్ని వీడియోలు మాత్రం విడుదలయ్యాయి.

### ఇద్దరు హెచ్‌సీయూ విద్యార్థుల రిమాండ్

భూమిని చదును చేసేందుకు వచ్చిన ఎక్స్‌కవేటర్లను అడ్డుకున్న కొంతమంది హెచ్‌సీయూ విద్యార్థులను ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించిన విషయం తెలిసిందే. విద్యార్థులు, పోలీసులకు జరిగిన తోపులాటలో మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి. ఆయన కాలుకు ఫ్రాక్చర్ కావడంతో హెచ్‌సీయూలో పీడీఎఫ్ స్కాలర్ రోహిత్‌కుమార్, పీహెచ్‌డీ స్టూడెంట్ ఎర్రం నవీన్‌కుమార్‌పై 329(3), 182(1), 132 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, హెచ్‌సీయూలో సోమవారం కూడా విద్యార్థులు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డికి శవ యాత్ర నిర్వహించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. పోలీసులు గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.

# ఇప్పుడు నువ్వు చేస్తున్నదేంటి రేవంత్



**హెచ్‌సీయూ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు**

**ఇద్దరు విద్యార్థుల ఆచూకీని సర్కార్ బయటపెట్టాలి**

**ఈ అంశంపై రాహుల్ స్పందించాలి: కేటీఆర్**

**హైదరాబాద్, మార్చి31:** "నువ్వు ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా జాగలు ఉండవన్నావు కదా.. మరిప్పుడు ప్రభుత్వ భూములు అమ్ముతూ.. నువ్వు చేస్తున్నదేంటి రేవంత్‌రెడ్డీ" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న భూ పరిరక్షణ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిలుస్తుందని పేర్కొన్నారు. పలువురు హెచ్‌సీయూ సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి అక్కడి పరిస్థితులను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భూముల పరిరక్షణకు యూనివర్సిటీ విద్యార్థులు చూపుతున్న తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. హెచ్‌సీయూలో ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేసి జైలుకు పంపినట్లు చెబుతున్నారని, వారి ఆచూకీని ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో హెచ్‌సీయూకు రెండు సార్లు వచ్చి వెళ్లిన రాహుల్‌గాంధీ.. ఇప్పుడు తాజా అంశంపైనా స్పందించాలని కోరారు. బీజేపీతోపాటు ఇతర రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు... ఈ విషయమై ఎందుకు మాట్లాడడం లేదు? విద్యార్థుల తరఫున నిలబడేందుకు వారి మనసు రావడం లేదా? అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ, ఫార్మా సిటీల్లో 45,000ఎకరాలు అందుబాటులో ఉన్నప్పటికీ.. 400 ఎకరాలపై ఎందుకింత దారుణంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వందలాది బుల్డోజర్లతో అక్కడున్న చెట్లు, జంతువులను చంపి.. మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. హెచ్‌సీయూ చుట్టూ ఉన్న పచ్చదనాన్ని కాపాడుకోగలిగితే భవిష్యత్తుకు భరోసా ఉంటుందని.. లేదంటే ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

# రేవంత్.. మీకు మానవత్వం లేదా?

**విద్యార్థినుల జుట్టు పట్టుకుని లాక్కెళ్తారా?**

**భూములమ్మితే తప్ప పాలించే పరిస్థితి లేదా?**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్, మార్చి 31:** సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించాలంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా తప్పుపట్టారు. "సీఎం రేవంత్.. మీకు కనీస మానవత్వం లేదా? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే... వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా? అమ్మాయిలని చూడకుండా జుట్టు పట్టుకుని లాక్కెళ్తారా? ఇదేం పద్ధతి? భూములు అమ్మితే తప్ప రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన? అంతమాత్రానికి మీరెందుకు... కేఏ పాల్‌కు అప్పగించినా అదే పని చేస్తారు" అని తీవ్రంగా విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, మొత్తం ఘటనపై విచారణ జరపాలని సంజయ్ డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జి జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోందని నిలదీశారు. విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు



ప్రకటిస్తోందని చెప్పారు. కాగా, తెలంగాణలో హరిత విధ్వంసం జరుగుతోందని సంజయ్ ఆరోపించారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 25లక్షల చెట్లను నరికేసి, హరితహారం పేరుతో కొనోకార్పస్ కల్లోలం తెచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కంచ గచ్చిబౌలిలో చెట్లు నరికి ప్రకృతిని నాశనం చేస్తోంది. గొడ్డలి మారలేదు.. పట్టిన చేతులే మారాయి. తెలంగాణాలో పాలన.. అటవీ నాశన మాఫియా చేతిలో బందీ అయింది" అని ఎక్స్ వేదికగా విమర్శించారు. కాగా, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఫొటో పెట్టకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రూప్–1లో మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.



# హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ వివాదం.. సీఎం సీరియస్

- ఉచితంగా కాదు.. డబ్బులకే అడిగాం.. హెచ్‌సీఏ వెల్లడి
- ఇచ్చిన హామీని ఎస్ఆర్‌హెచ్ నిలబెట్టుకోలేదని ఆరోపణ

**హైదరాబాద్, మార్చి 31:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎసఆర్‌హెచ్) యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అందుకు కారకులైనవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వివాదంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. కాంప్లిమెంటరీ పాసుల విషయంలో తమపై హెచ్‌సీఏ ఒత్తిడి తెస్తోందని, వేధింపులకు గురి చేస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించిన విషయం తెలిసిందే..! హెచ్‌సీఏ తీరు మారకపోతే.. హైదరాబాద్ నుంచి ఐపీఎల్ వేదికను మార్చుకుంటామని హెచ్చరించింది. దీంతో ఈ వివాదం ముదిరి.. సీఎం దృష్టికి వెళ్లింది. దీంతో.. ఆయన విచారణకు ఆదేశిస్తూ.. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని విచారణాధికారిగా నియమించారు. సమగ్ర విచారణ జరిపి, నివేదిక ఇవ్వాల్సిందిగా ఆయనను ఆదేశించారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఎవరు ఇబ్బంది పెట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనిఫాం ఆఫీసర్లయినా, ఇతరులెవరైనా ఉపేక్షించేది లేదన్నారు. కాగా.. ఈ అంశంపై హెచ్‌సీఏ స్పందించింది. తాము కోటాకు మించి కాంప్లిమెంటరీ పాసులను ఎన్నడూ అడగలేదని పేర్కొంటూ.. సోమవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. "హెచ్‌సీఏ క్లబ్ సెక్రటరీలకు ఇచ్చే పాసులు సరిపోక.. మరికొన్ని పాసులను డబ్బులిచ్చి కొనుగోలు చేయడానికి అవకాశమివ్వాలని కోరాం. అందుకు ఎస్ఆర్‌హెచ్ అంగీకరించింది. ఆ తర్వాత ఇలా ఈమెయిల్స్‌ను లీక్ చేయడం పద్ధతికాదు" అని ఆ ప్రకటనలో వివరించింది. స్టేడియంలో సీట్ల మార్పు సమయంలో.. ఆరెంజ్ రంగు సీట్లకు అయ్యే వ్యయంలో రూ.10 కోట్ల వరకు సీఎసఆర్ నిధుల కింద అందజేస్తామని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ ముందు పేర్కొన్న ఎస్ఆర్‌హెచ్.. ఆ హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించింది. ఆ నిధులను అడిగితే.. స్టేడియానికి రంగులు వేయడానికి ఖర్చుచేశామని చెప్పిన ఎస్ఆర్‌హెచ్.. పనుల వివరాలు మాత్రం చెప్పడం లేదని వివరించింది. ఇప్పటికైనా ఈమెయిల్ రాయబారాలను కట్టిపెట్టి, సమస్య పరిష్కారానికి హెచ్‌సీఏ కార్యవర్గంతో చర్చించేందుకు ముందుకు రావాలని ఎస్ఆర్‌హెచ్‌ను కోరింది.

# హెచ్ సి యూ భూముల ఆక్రమణ నిలిపివేయాలి: పి.ఎస్.యూ

సికింద్రాబాద్, మార్చ్ 31 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీ యు) కి సంబంధించిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్(పి ఎస్ యూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు పి ఎస్ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను నిరసిస్తూ ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద సోమవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలోనే విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. ప్రతీష్టాత్మక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను బలవంతంగా గుంజుకోవడమంటే పేద విద్యార్థుల చదువుల ను ధ్వంసం చేయడమేనని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం భూముల అమ్మకం మానుకోవాలని డిమాండ్ చేశారు. వరుస సెలవుల సమయంలో జీవవైవిద్యం కలిగిన కాంచ గచ్చిబౌలి అడవులను వందలాది జెసిబి లు, బుల్డోజర్లతో ధ్వంసం




చేయడం అత్యంత అమానుశం అని అవేదన వ్యక్తం చేశారు. మరోవైపు భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని శాంతియుత నిరసన తెలిపుతున్న విద్యార్థులపై పోలీసు బలగాల ద్వారా దాడి చేయించి, వారిని భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు లేవనెత్తుతున్న అంశాలపై యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికి కొమ్ము కాయడమే అవుతుందన్నారు. పర్యావరణాన్ని, జీవ వైవిద్యాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వ చర్యలను మానుకొని, విద్యార్థులతో చర్చించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.యూ నాయకులు పగిళ్ల ప్రశాంత్, టోనీ, రవి,ఏ శ్రీధర్ యాదవ్, సురేష్, గోవర్ధన్, మహేష్, గోపి, ఆనంద్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలే నాయకులకు వెన్నుముక

### ఉద్యమ నేత గూడ ఐలయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 31(వాయిస్ టుడే) కార్యకర్తలే నాయకులకు వెన్నుముక ఉద్యమ నేత గూడ ఐలయ్య గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ కౌన్సిలర్ కార్యాలయంలో కార్యకర్తల మధ్యన ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ ఓబీసీ అధ్యక్షులు ఉద్యమ నేత సాజిక కార్యకర్త గూడ ఐలయ్య గౌడ్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు మరియుకార్యకర్తల మధ్యన నిర్వహించారు ఈ సందర్భంగా ఐఎన్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ నాయకుడుగా ఎదగాలంటే కార్యకర్తలు అండదండ ఉండాలని అన్నారు నాయకునికి కార్యకర్తలు వెన్నెముక లాంటి వారిని వారిని మరిచిన నాయకులు సమాజంలో రాణించబడరని అన్నారు ఈ జీవితం ప్రజల కోసం అంకితము నిరంతరం ఉద్యమిస్తామని అన్నారు స్వతంత్ర ఫలాలు ప్రతి పేదవాడికి అందాలని దానికోసం ఉద్యమిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ జాతీయ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ జహంగీర్ దళిత సేన జాతీయ అధ్యక్షులు అమర్ బాబు రాష్ట్రీయ దళితసేన జాతీయ అధ్యక్షులు అభి జే జేమ్స్ ప్రధాన కార్యదర్శి బాలరాజు ఓబిసి జాతీయ ఉప అధ్యక్షులు ఏం జనార్దన్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు కే మహేష్ యాదగిరి యువజన నాయకులు రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ రోహిత్ గౌడ్ డివిజన్ యువజన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ మనోజ్ కార్తీక్ గౌడ్ గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్లపై అఖిల పక్షం బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలి.....

### ముఖ్యమంత్రికి ఆర్ కృష్ణయ్య లేఖ.....

సికింద్రాబాద్, మార్చ్ 31 (వాయిస్ టుడే ప్రతినిధి): రిజర్వేషన్ల అంశం చర్చించడానికి అఖిల పక్షంతో పాటు బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ బిల్లు అసెంబ్లీలో పాస్ అయి చట్టం చేసి న్యాయ నిపుణులతో చర్చించి బీసీ బిల్లు అమలు చేయడంతో భిన్న భిప్రాయాలు వ్యక్త మవుతున్నాయని పేర్కొన్నారు. ఈ అంశంపై లోతుగా చర్చించి అమలు కోసం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం సోమవారం బీసీ భవన్ నుండి ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా ఆర్ కృష్ణయ్య కోరారు. బిల్లుకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల శాతం నిర్ణయించే అధికారం రాజ్యాంగంలోని 243 డి 6 ప్రకారం రాష్ట్రానికి అధికారం ఇచ్చారని, అసెంబ్లీలో బిల్లు పాస్ చేశారు. కాబట్టి అమలు చేయడానికి వెంటనే జీవో జారీ చేయాలని కోరారు. విద్య ఉద్యోగ రిజర్వేషన్ల విషయంలో రాజ్యాంగ సవరణ అవకాశం పడవచ్చని ఇలా రెండు బిల్లులపై భిన్నాభిప్రాయాలు ఉన్నందున నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




**రంజాన్ పండగ సందర్భంగా ,హబ్సిగూడ రామంతాపూర్ ,ఉప్పల్ డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తౌఫిక్ ,జావీద్ ,పీరంభి ,అసిఫ్ ఇంటికి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి, వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తున్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

**- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)**

## హెచ్.సీ.యూ భూముల విషయంలో 2004లో జరిగిన ఒప్పంద లేఖను బయటపెట్టిన ప్రభుత్వం

సికింద్రాబాద్, మార్చి 31 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూమి విషయంలో వివాదం నెలకొన్న పరిస్థితుల్లో ప్రస్తుతం 2004లో హెచ్ సి యు కి ప్రభుత్వానికి భూ బదలాయింపు లేఖ బయటకు వచ్చింది. ఈ భూమిని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు 2004లో ప్రభుత్వానికి అప్పగించారు. 2004 లోనే 534.28 గుంటల భూమిని ప్రభుత్వానికి అప్పగించినట్లు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి అప్పటి రిజిస్ట్రార్ నర్సింహులు సంతకాలు చేశారు. అందుకు ప్రతిగా గోపనపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 36లో 191, సర్వే నెంబర్ 37లో 205 ఎకరాల భూమిని వర్సిటీకి బదలాయించింది. ఈ మేరకు భూబదలాయింపుకు సంబంధించి



అప్పటి రిజిస్టర్ వై నరసింహులు సంతకం చేసిన కాపీని విడుదల చేశారు. భూమికి భూమి తీసుకున్న తర్వాత తిరిగి అదే భూమిపై వివాదం తలెత్తడం విచారకరం... కాకుండా ఎన్నో అనుమానాలకు, రాజకీయ కోణాలకు తావిస్తోంది.

# బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి

**ముఖ్యమంత్రిని కోరిన గిరిజన సంఘాల నాయకులు..**

**బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకి నష్టం...**

**గిరిజన శక్తి, జేఏసీ నాయకులు....**

సికింద్రాబాద్, మార్చ్ 31 (వాయిస్ టుడే ప్రతినిధి): బంజారాల కు న్యాయం చేసే విధంగా రాష్ట్ర క్యాబినెట్లో బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి బంజారాలోని సీనియర్ ఎమ్మెల్యేకు చోటు కల్పించాలని కోరారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని ఇటీవల ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులకు వివరించామని వెల్లడించామన్నారు. సోమవారం గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ, గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడం లో తెలంగాణ రాష్టంలోని 30 లక్షల జనాభా కలిగిన బంజారాల పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వంతో నే మాకు న్యాయం జరుగుతుందని భావించి కాంగ్రెస్ పార్టీకి




వెన్నుంటూ నిలిచిన లంబాడ సామాజిక వర్గమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో అన్నీ సామాజిక వర్గాలకు సముచిత స్థానం ఇచ్చి బంజారా జాతికి మంత్రి పదవి ఇవ్వకపోతే బంజారా సమాజం కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. బంజారా జనాభా ఎక్కువున్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు ఎక్కువ మంది గెలిచారని చెప్పారు. పార్టీ పెద్దలు వాటిని దృష్టిలో పెట్టుకొని మంత్రివర్గ కూర్పు చేయాలని ఇటీవల ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, కే, సి,వేణుగోపాల్, మీనాక్షి నటరాజ్, మహేష్ కుమార్ గౌడ్, డీకే శివకుమార్, పవన్ కేరా, అనేక పెద్దలను కలిసి వినతి పత్రాలు అందజేశామని తెలిపారు.

గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు అశోక్ రాథోడ్, గిరిజన జేఏసీ ఛైర్మెన్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని ఇప్పటివరకు వినతి పత్రాలు మాత్రమే ఇవ్వడం జరిగిందని, ఇప్పటినుండి నిరసన కార్యక్రమాలు కూడా చేపడతామని హెచ్చరించారు. జిల్లాల వారీగా గిరిజన సంఘాలు ప్రతి జిల్లాలో రాష్ట్ర మంత్రులకు అలాగే డిసిసి అధ్యక్షులకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాలు ఇస్తామన్నారు. ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతికి మంత్రి పదవి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీకి చాలా నష్టం తప్పదని హెచ్చరించారు. గెలిచిన నలుగురు ఎమ్మెల్యేల్లో ఎవరికైనా పార్టీ విధేయ తగా ఉన్నవారికి సీనియర్ గా ఉన్నవారికి అవకాశం ఇస్తే బంజారా జాతి ఎప్పటికీ కాంగ్రెస్ తోనే ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్పతి నాయక్, శివ నాయక్, ఐతరాజు అంబెదర్, కొండ్రపల్లి రమేష్,రాజు నాయక్, లచ్చు సాదు,నరేష్,శివ చౌహాన్, శ్రీను నాయక్



## రంజాన్ పర్వదినాన ఈద్గలో సామూహిక ప్రార్ధనల్లో పాల్గొన్న రాగిరి టింకు గౌడ్

### చిన్నారులతో అలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టింకు గౌడ్

కంటోన్మెంట్ మార్చి 31 (వాయిస్ టుడే ప్రతినిధి): పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా న్యూ బోయినపల్లి పెన్షన్ లైన్ ఈద్గా లో సామూహిక ప్రార్ధనల్లో పాల్గొని పలువురు ముస్లిం సోదరులను మరియు ముస్లిం చిన్నారులను అలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ యువ నాయకుడు రాగిరి టింకుగౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవడం.. ఈ ప్రార్థనలో పాల్గొని అల్లా కృపకి పాత్రులవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అని ఆయన అన్నారు అలాగే ప్రతి ఒక్కరు కూడా ఆ అల్లా దయతో వారు జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకొని.. సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీంకు గాడ్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



## ప్రవీణ్ పగడాల సంతాపంగా క్యాండిల్ ర్యాలీ

### పోలీసుల అనుమతి కోరిన క్రైస్తవ ఫెలోషిప్

కంటోన్మెంట్, మార్చ్ 31 (వాయిస్ టుడే ప్రతినిధ) పాస్టర్ ప్రవీణ్ పగడాలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహణ సంతాపం తెలిపేందుకు కంటోన్మెంట్ క్రైస్తవ ఫెలోషిప్ నిర్ణయం చేసింది. ఏప్రిల్ 5వ తేదీని సాయంత్రం తిరుమలగిరిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని స్థానిక ఏసీపీని కలిసి అనుమతి కోరినట్లు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రవీణ్ పగడాల హత్య తరువాత కూడా అనేక మంది రకాలుగా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని వారు వెల్లడించారు. కేసు విచారణలో ఉందని అందులో భాగంగా ప్రతి ఒక్కరు కాస్త ఓపిక పట్టాలని విజ్ఞప్తి చేశారు. క్రైస్తవులు అంటేనే శాంతితో ముందుకు సాగుతారని క్రీస్తు చూపిన మార్గంలో తాము ముందుకు సాగుతామన్నారు. ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని స్పష్టం చేశారు.కులమతాలకు అతీతంగా అందరు మనుష్యులే అని మానవత్వంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ప్రసంగి,పాస్టర్ జూలియస్ సంతు,పాస్టర్ మత్యూస్,పాస్టర్ రత్నం,జనరల్ సెక్రటరీ మనోహర్, పాస్టర్ చార్లెస్,పాస్టర్ శేఖర్,వరుణ్ రీఛార్డ్,మహేష్, రాకేష్,జీవతర్నం,సాల్మోన్ తదితరులు పాల్గొన్నారు.



## నిజాంపేట్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

కుత్బుల్లాపూర్ మార్చ్ 31(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ రంజాన్ పండుగ సందర్భంగా నిజాంపేట్ ఈద్గా వేడుకలలో చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ ఆహ్వానం మేరకు ప్రత్యక పార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి , కోలన్ జీవన్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాబా ఫసి ఉద్దీన్ ను రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చం అందించిన స్థానికులు

జూబ్లీహిల్స్ 31 మార్చ్ (వాయిస్ టుడే): బోరబండ డివిజన్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసిఉద్దీన్ గారి నివాసంలో రంజాన్ వేడుకల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలియచేసిన బోరబండ స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారు మాట్లాడుతూలిరంజాన్ ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగ అని సత్యం శ్రీరంగం అన్నారు. ఈ కార్యక్రమంలో , మైనారిటీ సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీసీ,ఎస్సీ,ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావం



## దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి....

**కుందారం గణేష్ చారి....**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రం....**

సికింద్రాబాద్, మార్చ్ 31 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో 42% బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి ఢిల్లీకి పంపించిందని, ఈ అంశం రాష్ట్రానికి పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పార్టీ కార్యాలయంలో కలిసి రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నిర్ణయం తీసుకొని దేశవ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అందుకు కేంద్ర మంత్రిగా రిజర్వేషన్లపై ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి వేశారు. కిషన్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించి రిజర్వేషన్లు అంశంపైనే చర్చ జరుగుతుందని న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వేముల వెంకటేష్, జాజుల లింగం గౌడ్, శేఖర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య జయంతిని విజయవంతం చేయాలని పిలుపు.

**గోడపత్రిక ఆవిష్కరణ...**

**సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి...**

ముషీరాబాద్, వాయిస్ టుడే: వెట్టిచాకిరి పై తిరగబడ్డ ఫిరంగి... దొడ్డి కొమురయ్య అని ఏప్రిల్ 03 న జరిగబోయే జయంతి సభను విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పిలుపునిచ్చారు. సుందర విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొడ్డు కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఎప్రిల్ 3 న బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జయంతి సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టిపిఎస్ కే హాల్లో గొడ పత్రిక అవిష్కరించారు. జరగబోయే సభలో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ప్రముఖ వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న, ప్రొఫెసర్ కంచె ఐలయ్య విప్లవ గాయకురాలు విమలక్క ఎస్ వినయ్ కుమార్ భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోననున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో టిపిఎస్ కే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు రాజేందర్ రెడ్డి దొడ్డి రమెష్,గనం నర్సింహా పాల్గొన్నారు.



## ఈద్ మీలాద్ కార్యక్రమంలో పాల్గున్న భవాని శంకర్

జూబ్లీహిల్స్ 31 మార్చ్ (వాయిస్ టుడే): రంజాన్ పండుగా సందర్భంగా బండపల్లి భవాని శంకర్(కంటెస్టెడ్ కార్పొరేటర్ రహమత్ నగర్ డివిజన్/గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి) గారితో రహమత్ నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి టి.అంజయ్య నగర్ లోని ఫర్హిదా బేగంఏమాజీద్ గారి నివాసానికి, మరియు మాజీ డివిజన్ అధ్యక్షులు జాఫర్ హుస్సేన్ గారి నివాసానికి, మరియు సాక్షి రిపోర్టర్ యాకుబ్ గారి నివాసానికి విచ్చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, వారు ఏర్పాటు చేసినటువంటి విందును స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి గ్యారా నాగరాజు, అరుణ్ గౌడ్, సువర్ణమ్మ యాదయ్య, బెన్హర్, సాబన్న. సాయి సూరజ్. రవీందర్ రెడ్డి, లిమార్టిన్, పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్య సాధన కోసమే జేఏసీ...




సికింద్రాబాద్, మార్చ్ 31 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రాన్ని స్థాపించడానికి ఆనాడు అన్ని పార్టీలు అన్ని సంఘాలను ఒక్కటిగా చేయడానికి తెలంగాణ రాష్ట్రం లో జేఏసీ ని స్థాపించాయని అదే తెలంగాణలో మన బీసీ,ఎస్సీ, ఎస్టీల రాజ్యం స్థాపించడానికి తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రాజ్య సాధన జేఏసీ అవసరం అని భావించి ఈ వేదిక ని ప్రారంభిస్తున్నామని జేఏసీ సమన్వయకర్త సభ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ అన్నారు. సోమవారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన నూతన జేఏసీ ఆవిర్భావం జరిగింది. రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవి, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమలి , జస్టిస్ ఈశ్వరయ్య ఏపీ రిటైర్డ్ చీఫ్ జస్టిస్ నేషనల్ బీసీ కమిషన్ చైర్మన్ చేతులమీదుగా ఈ నూతన జేఏసీ ఆవిర్భావ సభను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. తెలంగాణలో 93% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల హక్కులు అంతిమంగా రాజ్యాధికారం కోసం ఈ నూతన జేఏసీ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని, ఈ జేఏసీ నీ ఒక తెలంగాణ రాజ్య సాధన దీపం గా వెలిగిద్దా మని, దీనిని ఆరకుండా చేతులు అడ్డం పెట్టుకుని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసి తో కాపాడుకుందామని ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ రామయ్య యాదవ్ సూచించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిందే నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో నని తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీలకు భూమి లేనప్పుడు ఆ నీళ్లు ఎవరి పొలంలో పారాలనీ ప్రశ్నించారు. పన్నులు కట్టేది బీసీ ఎస్సీ ఎస్టీలు, ఆ పన్నుల ద్వారా వచ్చిన సొమ్మును మాత్రం అగ్రవర్ణాలు దోచుకుంటున్నాయి ,ఇందులో మన బీసీ,ఎస్సీ, ఎస్టీ వాటా ఎంత అని ప్రశ్నించారు. తెలంగాణ కోసం 1200 మంది బిడ్డలు ప్రాణత్యాగాలు చేసింది కెసిఆర్ లాంటి తాగు బోతోడిని సీఎం చేయడం కోసం కాదని, అన్ని ఉద్యమాలలో బీసీ,ఎస్సీ,ఎస్టీ లు మాత్రమే చనిపోయారనీ, బీసీ ఎస్సీ ఎస్టీ లు లేకపోతే ఉద్యమాలే లేవని అన్నారు.

ఇప్పటికి మన పల్లెలలో బానిసత్వం పోలేదనీ, 10 శాతం గా వున్న అగ్రకులాలు రాజ్యాధికారం అనుభవిస్తుంటే, 90 శాతం గా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ లకు ఎందుకు రాజ్యాధికారం రావడం లేదని ప్రశ్నించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీల మానసిక భావజాలం మారితే నే రాజ్యాధికారం వస్తుందని తెలిపారు. ఈ సమావేశం లో దాసోజు లలిత, అశోక్, రాంబాబు నాయక్, తెలంగాణ విఠల్, ప్రొఫెసర్ లు, బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మిమిక్రీ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉగాది మేళా ఈ కార్యక్రమాన్ని 30 మంది..

మిమిక్రీ కళాకారులతో అత్యద్భుతంగా వారి యొక్క ప్రదర్శనలు ఏర్పాటు చేసి సభికులను రంజింపజేశారు ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శివారెడ్డి, భవిరి రవి,రాకింగ్ రాకేష్, జీవీన్ రాజు,జబర్దస్త్ శాంతికుమార్, గురుస్వామి, జితేంద్రనాథ్, ఎం .రమేష్ ,అంజనకుమార్ , కార్యక్రమాలు అద్భుతం చేయగా, మరో 20.మంది కళాకారులు కార్యక్రమాన్ని చేశారు. డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ మతి శోభా వేణుమాధవ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు గౌరవాధ్యక్షులుగా వెంకట్ రెడ్డి అభినందన భవాని లయన్ సాయిబాబా జెసిఐ ఇంటర్నేషనల్ అల్యూమిని క్లబ్ జోన్ 12 అధ్యక్షులు చైర్మన్ గుప్తా అలాగే ప్రెసిడెంట్ వేణుగోపాల్ జెసిఐ ఇండియా మైత్రి లామ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

## పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్'

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. రంజాన్ పర్వదినం వేడుకలు సోమవారం భువనగిరి పట్టణంలోని ఈద్గా పరిధిలో వివిధ ప్రాంతాలలో మైనార్టీ సోదరులతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు



## రాజీవ్ యువ వికాస పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

### – రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



వాయిస్ టుడే న్యూస్, మర్చి 31 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక "ఈదుల్ ఫితర్" ప్రార్ధనలు నిర్వహించారు. మతపెద్ద మొహమ్మద్ షఫీ రంజాన్ సందేశంలో భాగంగా ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం ఒకరికొకరు అలాయ్ బలయ్ చేసుకుంటా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్,మహబూబ్ అలీ, షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ పండుగను పురస్కరించుకుని ఉప్పల్‌లోని బీరప్ప గడ్డలో గల స్వర్గీయ బుడ్డే సాబ్ ఇంటి వద్ద జిహెచ్ఎంసి కార్మికులకు బట్టలు పంపిణీ చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి తో పాటు ఆయన కుమారుడు దృశ్యం. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

# విద్యార్థులపై లాఠీ చార్జి హేయమైన చర్య

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

### ఎబివిపి కరీంనగర్ శాఖ



కరీంనగర్, మార్చి 31 (వాయిస్ టుడే): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపివేయాలని,వెంటనే ఆ భూములను యూనివర్సిటీ యాజమాన్యానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఎబివిపి శాతవాహన యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గేట్ వద్ద నిరసన తెలియజేయస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేయడం జరింగింది.ఈ సందర్భంగా ఎబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీల పై కక్ష్య కట్టిందని, వాటి భూములను కాజేసి తన అనుయాయులకు అప్పగించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఏ విధంగా ఉంటుందో తన చర్యల ద్వారా రేవంత్ రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. కేవలం చంద్రబాబు కోసమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయడం రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు యూనివర్సిటీ పట్ల ఒక తెలియని అనుభూతి ఉంటుంది కనుక తమ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం వేలం వేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల పైన పోలీసులు అత్యుత్సాహంతో లాఠీ చార్జీ చేయడాన్ని ఎబివిపి తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. గతంలో విద్యార్థులు,మేధావులు,విద్యావేత్తలు వ్యతిరేకించినా అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హై కోర్టు నిర్మాణం పేరిట 100 ఎకరాలు లాక్కునారని,ఇప్పుడు డెవలప్మెంట్ పేరుతో 400 ఎకరాల హెచ్ యుసి భూములు దొబ్బడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఎంతో ప్రతిష్ఠాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీల పైనే కన్నేసిన రేవంత్ రెడ్డి, ఓయు నిర్బంధాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం మిగతా యూనివర్సిటీల పై కూడా కన్నేసిందని విద్యార్థులు మేల్కొని ఉద్యమాలకు సిద్ధం కావాలని,లేకపోతే యూనివర్సిటీలకు మనుగడ ఉండదన్నారు. ప్రభుత్వం వెంటనే వేలాన్ని నిలిపి వేసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి భూములు అప్పగించాలని లేకపోతే ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు బాల కృష్ణ,నగర కార్యదర్శి నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విగ్నేష్, జోనల్ ఇన్చార్జులు విష్ణు, యోగేష్, సాయి పాల్గొన్నారు.

# ఐఏఎస్ నా లక్ష్యం.... లక్ష్మీ సాహితి

## గ్రూప్ వన్‌లో 129 వ ర్యాంక్ సాధించిన సాహితి



ఖమ్మం బ్యూరో, మార్చ్ 31 ( వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో వైరా కి చెందిన సంగేపు లక్ష్మి సాహితి రాష్ట్రంలో 129 ర్యాంకు, మల్టీ జొన్ 1 లో 69 వ ర్యాంకు సాధించింది. వైరా మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంఘపు వెంకటేశ్వర్లు కవిత దంపతులకు కొడుకు కూతురు ఉన్నారు. రెండో సంతానమైన లక్ష్మి సాహితీ ఐఏఎస్ లక్ష్యంగా ప్రిపరేషన్ ప్రారంభించింది. ఎలాంటి కోచింగ్ లేకుండా హైదరాబాదులో ఉంటూ ఇంటి వద్దనే పట్టుదలతో రోజుకు 12 గంటలు చదువుపై దృష్టి సాధించి గ్రూప్ వన్ లో ర్యాంకు సాధించింది. సంఖ్యపు వెంకటేశ్వరరావు ఎల్ఐసి ఏజెంట్ గ ఉంటూ వైరాలో నివాసముంటున్నాడు. సంగేపు సాహిత్య ఒకటి నుంచి ఏడువ తరగతి వరకు వైరా మధు విద్యాలయం, 8 నుంచి 10వ తరగతి వరకు ఖమ్మం రీజోనేస్ ,ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య, డిగ్రీ హైదరాబాద్ నారాయణ ఇంటిగ్రేటెడ్ కళాశాల, పీజీ ఎంఏ ఉసుమనియ యూనివర్సిటీ అనుబంధం ప్రొఫెసర్ రాంరెడ్డి యూనివర్సిటీలో పూర్తిచేసింది. ఆంధ్ర ఏపీపీఎస్ మెయిన్స్ పరీక్షలకు సెలెక్ట్ అయిన లక్ష్మి సాహితీ ఇంటర్వ్యూలో సక్సెస్ కాలేక పోయింది. అయినా పట్టుదలతో హైదరాబాదులోనే ఉంటూ ఎలాంటి కోచింగ్ సెంటర్ కు వెళ్లకుండా చదువుకుంటూ శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ వారు పెట్టిన టెస్ట్ సిరీస్లను రాసి పట్టుదలతో ముందుకు సాగింది. హరీష్ అనే ఉపాధ్యాయుడు ఇచ్చిన గైడెన్స్ తనని పట్టుదలగా ముందుకు సాగించాయని భవిష్యత్తులో ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని తెలిపింది. సమాజంలో ఆడపిల్లలను చిన్నచూపు చూడొద్దని ఆడపిల్లలు అన్నిటిలో రాణిస్తారని ముఖ్యంగా ఉమెన్స్ సేఫ్టీ ఎంతో ఉపయోగమని అన్నారు. ఖమ్మంలో చదువుకునే సమయంలో పాఠశాల వారు పెయింటింగ్ కాంపిటేషన్ కు తీసుకెళ్లిన సమయంలో నేను పెయింటింగ్ వేస్తుండగా అప్పటి కలెక్టర్ సిద్ధార్థ జైన్ వచ్చి నా పెయింటింగ్ ను తిలకిస్తున్నారు. కానీ కలెక్టర్ అని నాకు తెలియదు తర్వాత ఉపాధ్యాయులు సిద్ధార్థ జైన్ కలెక్టర్ అని చెప్పడం జరిగింది .అప్పుడే నా మనసులో నేను ఎందుకు ఐఏఎస్ కాకూడదు అనే ఆలోచన తట్టింది ఆ ఆలోచనతో ఆ పట్టుదలతోనే ఐఏఎస్ కావడమే ధ్యేయంగా ప్రిపరేషన్ ప్రారంభించడం జరిగిందని ప్రస్తుతం గ్రూప్ వన్ లో ర్యాంకు సాధించాను ఐఏఎస్ లక్ష్యంగా ముందుకు కొనసాగుతా అని లక్ష్మి సాహితి తెలిపింది



# ఎంపీ వద్దిరాజు పరామర్శ

ఖమ్మం మార్చి 31 ( వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం-యాదమ్మ దంపతులను పరామర్శించారు.రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం ఖమ్మం పర్యటనకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగభూషణంతో పాటు ఆయన సతీమణి యాదమ్మ ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరినట్లు తెలిసింది.ఎంపీ వద్దిరాజు వెంటనే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రంలతో కలిసి పెవిలియన్ మైదానం సమీపాన ఉన్న శ్రీభవ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగభూషణం-యాదమ్మల వద్దకు వెళ్లి పరామర్శించి, వారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ఎంపీ రవిచంద్ర నాగభూషణం-యాదమ్మలయోగక్షేమాలు అడిగి తెలుసుకుని, వారికి మరింత మెరుగైన చికిత్స అందించాల్సిందిగా వైద్యులను కోరారు.





# ఖమ్మంలో కాబోర్డ్ రహిత మామిడిపండ్ల మేళా

ఖమ్మం మార్చి 31 వాయిస్ టుడే : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళాను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు ప్రారంభించారు.

గత 13 సంవత్సరాల అనుభవంతో ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ కార్బైడ్ రహిత మామిడిపండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందిస్తున్నారు. ఈ సీజన్ కు మామిడిపండ్ల కొరత చాలా ఎక్కువగా ఉందని పంట సరిగా దిగుమతి రాలేదని అన్ని రకాల మామిడి పండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందుబాటులోకి సకాలంలో అందిస్తానని ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలెపు వెంకటరమణ హార్టికల్చర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో విద్యార్థులపై అణచివేత పెరిగింది

ఖమ్మం, మార్చి 31 :రాష్ట్రంలో ప్రభుత్వ అణచివేత విపరీతంగా పెరిగిపోయిందని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి .వెంకటేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వందలాది ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సి టీ భూములను వేలం వేయడాన్ని నిరసిస్తూ ఆదివారం యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్థానిక సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రామనరసయ్య విజ్ఞాన కేంద్రం నందు సోమవారం నిర్వహించిన పిడిఎస్ యూ ముఖ్యల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో పోలీస్ అరాచకత్వం, దమనకాండ విచ్చల విడిగా పెరిగిపోయిందని, దానికి నిదర్శనమే శాంతియూతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను లాఠీ ఛార్జ్ చేయడం తో పాటు, ఇడ్చుకుంటూ విద్యార్థులను అరెస్టు చేయడంపై మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలను నిరసించే ప్రతి గొంతునూ ప్రభుత్వం నొక్కుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో స్వేచ్ఛ, భావ ప్రకటన హక్కుని అణచి వేస్తున్న తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో ఈ విధంగా జరుగుతున్న అరాచకత్వానికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ దేశంలోని ప్రతి పట్టణానికి వెళ్లి ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ గురిం చి ఉపన్యాసాలు ఇస్తారని, కానీ తెలంగాణలో తమ సొంత పార్టీ పాలనలో విద్యార్థుల పై జరుగుతున్న అరాచకత్వంపై ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నిం చారు. తక్షణమే అదుపులోకి తీసుకున్న విద్యార్థులను భేషరతుగా విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. విద్యార్థులను విశాక్షణరైతంగా లాఠీ ఛార్జ్ చేసి అరెస్టు చేసిన పోలీసులు పై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి రావద్ద ని రేవంత్ రెడ్డి ప్రభుత్వన్ని వారు డిమాండ్ చేశారు.



# కరీంనగర్ ప్రజలకు తాగు నీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకోవాలి

## మాజీ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, మార్చి 31 (వాయిస్ టుడే): కరీంనగర్ నగరంలో త్రాగునీటి సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని లేని పక్షంలో లోయర్ మానేరు వద్ద ప్రజలతో కలిసి ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ధర్నా చేయడానికి కూడా వెనుకాడబోమని మాజీ మంత్రి, స్థానిక ఎంఎల్ఏ గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు .స్థానిక నేతలతో కలిసి ఆయన అడుగంటుతున్న లోయర్ మానేరు నీటి మట్టాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కరీంనగర్ ప్రజలు ఎలాంటి త్రాగునీటికి ఇబ్బందులు పడలేదు అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 885 ద్వారా ఎల్ఎండిలో ఎప్పుడు 13 టీఎంసీల నీరు ఉండేటట్టు చర్యలు తీసుకున్నారు అని. కేసీఆర్ పైన, కాళేశ్వరం నిర్మాణం పైన కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉన్నా కూడా నీటి తరలింపు చేయకుండా ప్రజలకు ఇక్కట్లు కలిగిస్తుంది అన్నారు. మార్చి నెలలోనే లోయర్ మనేర్ డ్యాంలో నీటి నిల్వలు అడుగంటితే జూన్ వరకు కరీంనగర్ పట్టణ ప్రజలు,మానేర్ పరీవాహక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయి అని, ప్రభుత్వం భేషజాలకు పోకుండా వెంటనే తగిన చర్యలు చేపట్టి లోయర్ మనేర్ డ్యాంకు నీటి తరలింపు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమాయత్తం చేసి ధర్నా నిర్వహిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బారస కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు చల్లా హరిశంకర్, నవీన్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ యాత్రను విజయవంతం చేయండి

## సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

ఏప్రిల్ 2 తేదిన జరగబోయే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ కరీంనగర్ రూరల్ మండలం చర్లబుత్కూర్ గ్రామంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి ఉల్యతిరేక కార్యక్రమాలకు వ్యతిరేకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నియోజక వర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి,మండల కోఆర్డినేటర్ మామిడి అనిల్, మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజుకు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

ఖమ్మంబీ మార్చి 31 ( వాయిస్ టుడే ): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిని పార్లమెంటులో ప్రస్తావించినందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఖమ్మంలోని ఎంపీ స్వగృహంలో సోమవారం ఆయన్ను కలిసి కృతజ్ఞత పూర్వకంగా శాలువా కప్పి సన్మానించారు. రాజ్యసభలో ప్రస్తావించడంతో పాటు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేయటంపై ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల విషయంలో తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. తన విజ్ఞప్తి పై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇప్పటికే రైల్వే టికెట్లలో ప్రజలందరికీ భారీ రాయితీలు ఉన్నాయని రైల్వే మంత్రి ప్రస్తావించినట్లు చెప్పారు. అయినా ఆ ఉన్న టికెట్లపై జర్నలిస్టులకు ఇచ్చిన రాయితీని పునరుద్ధరించాల్సిందేనని తాను కోరినట్లు ఎంపీ తెలిపారు. అవసరమైతే ఈ విషయంలో మిగతా ఎంపీలతో కలసి సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా 25 వేల మందికి పైగా జర్నలిస్టులు, దేశవ్యాప్తంగా లక్షల్లో ఉన్న జర్నలిస్టులు ఈ రైల్వే రాయితీని కోవిడ్ అప్పటి నుంచి కోల్పోతున్నారని తాను రాజ్యసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఇచ్చిన వినతినే ప్రస్తావించానని, రైల్వే పాస్ లను పునరుద్ధరించాల్సిందేనని కోరినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినందుకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీని ఎంపీ అభినందించారు. ఎంపీని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దుబ్బాకుల శ్రీను, కానంగి భిక్షం తదితరులు ఉన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
మంగళవారం, 1 ఏప్రిల్ 2025



## చీరలు పంపిణీ చేసిన పల్లా కిరణ్

ఖమ్మం మార్చి 31 ( వాయిస్ టుడే ): పల్లా కిరణ్ తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా నగరంలోని అన్ని వర్గాల నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సమాజ సేవకుడు పల్లా కిరణ్ తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి తల్లి జ్ఞాపకార్థం కుల మతాల కు అతీతంగా అన్ని వర్గాల సుమారు 300 మంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## గ్రూప్ 1కు అర్హత సాధించిన కొత్తపల్లి ఖుషీల్ వంశీ



పాలేరు,మార్చి 31(వాయిస్ టుడే)....................ఈనెల 30 వ తేదీ (ఆదివారం) ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలలో నియోజకవర్గంలోని కాకరవాయి గ్రామానికి చెందిన కొత్తపల్లి ఖుషీల్ వంశీ ,496 మార్కులు సాధించి జనరల్ ర్యాంకింగ్ లో 63, రిజర్వేషన్ కేటగిరీలో స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్ లేదా డీఎస్పీ ఉద్యోగం సాధించే అవకాశం ఉంది.గతంలో ఖుషీల్ వంశీ ఎస్సై ఉద్యోగంతో పాటు యూపీఎస్సీలో ఎంపికై ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్, సెంట్రల్ పోలీస్ అసిస్టెంట్ కమాండో (డిఎస్పీ) గా, మిలిటరీ ఆఫీసర్ గా ఎంపికైయ్యారు.అతను విద్యార్థిగా ఆరవ తరగతి నుండి ఖమ్మంలో శ్రీ చైతన్య ఇంటర్మీడియట్ వరకు, హైదరాబాద్ శ్రీ గాయత్రి ఇంటర్లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించి డిగ్రీ శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమీలో చేరి 10 పాయింట్లకు గాను 9.55 మార్క్స్ తో పీజీ ఢిల్లీ జేఎన్యూ సెంట్రల్ యూనివర్సిటీలో పూర్తి చేశారు. మొదటినుంచి చదువులో స్టేట్ ర్యాంకర్ గా రాణిస్తూ గతంలో ఎస్సై తో పాటు మూడు సెంట్రల్ గవర్నమెంట్ జాబులు సాధించగా ఇప్పుడు గ్రూప్ 1 స్టేట్ 63వ ర్యాంక్ జనరల్ లో స్టేట్ థర్డ్ ర్యాంక్ రిజర్వేషన్ పరంగా వచ్చింది. కొత్తపెల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి తల్లి పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శిగా తల్లిదండ్రులు భాద్యతలు నిర్వహిస్తూ ఇద్దరు కూడా ఉద్యమ నాయకులుగా ఉండి ప్రజాసేవలో ముందున్నారు,ఈ సందర్భంగా కుమారుడు సాధిస్తున్న ఉద్యోగాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయడమే నా జీవిత లక్ష్యం అని ఖుషీల్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## బండ రామేశ్వర్‌పల్లిలో మంగళవారం రోజున రక్తదాన శిబిరం

### ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 31: కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని బండ రామేశ్వర్ పల్లె లో రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవి ఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బాశెట్టి మీనా నాగరాజు సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్,జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ హైమాద్ లు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వేసవికాలం కావడం వలన రక్త నిల్వలు తగ్గిపోవడం జరిగిందని దూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు రక్తం దొరకకపోవడంతో నిజామాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లి తీసుకుని వచ్చే పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు ఉన్నట్లయితే వాటిని ఉచితంగానే చికిత్స నిమిత్తం వచ్చిన రోగులు పొందవచ్చునని అన్నారు,ఈ రక్తదాన శిబిరానికి యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్ లు పాల్గొనడం జరిగింది.



## రంజాన్ సందర్భంగా ముజీబోద్దీన్ మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బి. ఆర్. ఎస్ నాయకులు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 31: రంజాన్ పండుగ సందర్భంగా ఈరోజు BRS పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పూలమొక్క ఇచ్చి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన %దీ=రా% పార్టీ సీనియర్ నాయకులు గైని శ్రీనివాస్ గౌడ్, గెరిగంటి లక్ష్మినారాయణ, పిట్ల వేణుగోపాల్, మాసుల లక్ష్మినారాయణ, సంగి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 31: రామారెడ్డి మండల్ పోసానిపేట గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి బండి వారి మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బండి పరశురాం కోశాధికారి బండి శ్రీకాంత్ కార్యదర్శి కనగందుల నరసింహులు ఉపాధ్యక్షులు బండి నరేష్ లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.



# అవామీ హింద్ ట్రస్ట్ సేవలు హర్షణీయం

## నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్స్ పంపిణీ






ఖమ్మం మార్చి 31 ( వాయిస్ టుడే ): అవామి హింద్ వెల్ఫేర్ ట్రస్ట్ సేవలు హర్షణీయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ అన్నారు. ఆదివారం ఖమ్మం లోని సిటీ కన్వేషన్ హాల్లో ఆవామి హింద్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ హఫీజ్ మహమ్మద్ జావీద్ అహ్మద్ ఆధ్వర్యంలో సుమారు 170 మంది నిరుపేద ముస్లిం మైనారిటీలకు పవిత్ర రంజాన్ పర్వదినోత్సవానికి చెందిన రంజాన్ కీట్స్ లను పంపిణీ చేశారు.. ఈసందర్భంగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని దానధర్మాలకు చెందిన రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో, సంతోషాల నడుమ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.. ప్రతి ఏడాది నిరుపేద ముస్లింలు సంతోషాలతో పండుగను జరుపుకునేందుకు ట్రస్ట్ చైర్మన్ హాఫిజ్ జవ్వాద్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు నిర్వహించడం శుభప్రదమని అన్నారు. ప్రతి నిరుపేద ముస్లింలు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా కిట్స్ ని రూపొందించి అర్హులైన నిరుపేద ముస్లింలకు అందించడం అని గొప్ప పుణ్యకార్యమని ఆయన అన్నారు.. అనంతరం ఖమ్మం మదీనా మజీద్ ఉపాధ్యక్షులు అబ్దుల్ గఫార్ ఖాన్, బిఆర్ఎస్ మైనారిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్, జర్నలిస్ట్ జానిపాషా మాట్లాడుతూ..పుణ్యాలకు నెలవైన రంజాన్ మాసంలో. ప్రతి నిరుపేద ముస్లింలు తన నివాసాలలో ఆనందంతో పండుగ జరుపుకునే విధంగా రంజాన్ కిట్స్ ను అందిస్తున్న చైర్మన్ హాఫిజ్ జవ్వాద్ కు వారు శుభాకాంక్షలు తెలిపారు..

ఈసందర్భంగా హాఫిజ్ జవ్వాద్ మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా సామాజిక సేవకు విశేషంగా కొనసాగుతున్నాయని, కులమతాలకు అతీతంగా నిరుపేద యువతుల వివాహాలకు, నిరుపేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం తమ ట్రస్ట్ మానవీయతతో సేవలను అందిస్తూ వస్తుందని, అన్నారు. తెలుగు సంవత్సరాది తెలుగు ఉగాది సందర్భంగా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. గంగా, జమున, తెహజీబ్ వలె

అన్ని మతాలను గౌరవిస్తూ.. హిందూ ముస్లిం భాయి భాయి నిర్వచనాన్ని నిజం చేస్తూ.. రంజాన్ కిట్స్ లను రాతిదర్వాజ, నిజాం పేట, తదితర ప్రాంత ముస్లింమేతరులకు కూడా అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 31: కామారెడ్డి జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కోర్టు సమీపంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రంజాన్ ముబారక్ తెలుపుకున్నారు. ప్రార్థనలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్రలు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనతో కలిసి ప్రత్యేకంగా తయారు చేసిన స్వీట్ ను సేవించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసులు, ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంకే ముజీబుద్దిన్ ను కలిసి ఆ పార్టీ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## కూతురు ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన తల్లి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 31 : (జడ్చర్ల) నవాబుపేట మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన లావణ్య సోమవారం అదృశ్యం మైనట్లు తల్లిదండ్రులు మంగమ్మ, నర్సింలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఎస్సై విక్రమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## కామారెడ్డి జిల్లాలో ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన....

### తండోపతండాలుగా ప్రదర్శనను చూసేందుకు వచ్చిన ప్రజానీకం...

### అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్న ఎస్పీ చైతన్య రెడ్డి



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 31: జిల్లా కేంద్రానికి ఉన్న విశిష్టత ప్రతిఏటా ఉగాది సందర్భంగా ఆయా సంఘాల ఆధ్వర్యంలో, యువకులు అందరూ కలిసి ప్రధాన వీధుల గుండా ఎడ్లబండ్ల ప్రదర్శన జరుగుతుంది. ఈ ఏడాది కూడా ఉగాది పండగ సందర్భంగా వీక్లీ మార్కెట్, గాంధీ గంజ్, హరిజనవాడ, పెద్దమ్మగల్లి, భారత్ రోడ్, గోపాల స్వామి రోడ్, హరిజనవాడల లోని పురాతన గ్రామ దేవతల పెద్దమ్మ, దుర్గమ్మ, ముత్యాలమ్మ, రాజు రాజేశ్వరి, నల్ల పోచమ్మ, ఉరడమ్మ, మత్తడి పోచమ్మ, మల్లన్న, లస్మమ్మ, పోతలింగయ్య, శివ కేశవ కిష్టమ్మ, కోడూరి హనుమాన్, కట్ట మైసమ్మ, మంద మైసమ్మ, గడి మైసమ్మ, వేణుగోపాల స్వామి, కాళికాదేవి, కింది వాడకట్టు పోచమ్మలు మొదలైన దేవతల చుట్టూ మరియు మహత్మ గాంధి, అంబేద్కర్ విగ్రహాల చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శనతో రైతులు, కుల సంఘాల వారు, యువజన సంఘాల వారు పెద్ద ఎత్తున ఎడ్ల బండ్లను రంగురంగులతో చూడ ముచ్చటగా అలంకరించి గ్రామ దేవతల చుట్టూ ఎడ్ల బండ్లతో ప్రదక్షిణలు నిర్వహించారు. ఇట్టి ఎడ్ల బండ్ల ప్రదర్శనను తిలకించేందుకు పూర ప్రముఖులందరూ పట్టణ నాలుములల నుండి ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎడ్ల బండ్ల ప్రదర్శనకు కామారెడ్డి పట్టణ ఆబివృద్ధి సదరు సంఘం వారు గ్రామ దేవతల ఆలయాలకు రంగులు వేసి ముస్తాబు చేయగా, కామారెడ్డి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎడ్ల బండ్లు ఊరేగింపు తిరిగే ప్రాంతాల్లో మొరం, లైట్లు, మంచినీరు, టేంట్లు ఏర్పాటు చేయగా కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి %ఖూా% అధికారి మరియు పట్టణ %జ×% చంద్రశేఖర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నేలకొరిగిన ఉద్యమ తార

### గుమ్మడివెల్లి రేణుక ఎన్‌కౌంటర్‌లో కన్నుమూత

### అలిపిరిలో సీఎం చంద్రబాబుపై దాడి ఘటనలో రేణుక పాత్ర

### కడవెండిలోనే జరగనున్న అంత్యక్రియలు..



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: కడవెండి కన్నీరు మున్నీరైంది.. ఆ తలిదండ్రుల గుండె బరువెక్కింది.. సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఎంచుకున్న దారిలో మరో ఉద్యమ తార నేలకొరిగింది. రజాకార్లను తరిమికొట్టిన నేల పై ఉదయించిన ఉద్యమకెరటం గుమ్మడివెల్లి రేణుక అలియాస్ సరస్వతీ ఆదివారం చత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ లో మృతి చెందింది. చత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులో సోమవారం ఉదయం రిజర్వ్ గార్డ్స్ (డీఆర్జీ) గీడం, బీజాపూర్లోని బైరమ్‌గూడ పోలీస్ స్టేషన్ సరిహద్దు గ్రామాలైన నెల్లడ, అకేలి, బెల్నార్ ప్రాంతాల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు జరగగా గుమ్మడివెల్లి రేణుక అలియాస్ సరస్వతి అలియాస్ బాను అలియాస్ చైతు మృతి చెందినట్లుగా బస్తర్ ఐజీ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన రేణుక 2004 లో నక్సలైట్ ఉద్యమంలోకి వెళ్లి ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మెంబర్‌గా పనిచేస్తున్నారు. అలాగే సెంట్రల్ రీజినల్ బ్యూరో, ప్రెస్‌టీం ఇన్చార్జి, ఎడిటర్ ప్రభాత్ పత్రికలకు ఇన్చార్జిగా ఉన్నారు. రేణుక పై తెలంగాణలో 20 రూపాయల లక్షల రివార్డు, చత్తీస్‌గడ్‌లో 25 లక్షల రూ రివార్డు ఉండటం గమనార్హం. 21 ఏళ్లుగా ఉద్యమంలో పనిచేసిన రేణుక తెలంగాణలో జరిగిన కొన్ని కీలక ఆపరేషన్లలోనూ పాల్గొన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పై అలిపిరి ఘటనలో రేణుక ముద్దాయిగా ఉన్నారు. అరణ్యంలో గత 21 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమంలో కొనసాగుతూ ఉద్యమంలో ఎన్నో కష్టాలను ఒడిదుడుకులు ఎదురైనా ఆమె వెనకడుగు వేయలేదు. సహచరులెందరో ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసినా.. ఆమె శ్వాస చివరి వరకు ఉద్యమబాటను విడవకుండా అరుణ తారగా మిగిలిపోయింది రేణుక.

**కడవెండిలోనే అంత్యక్రియలు..**

**-రేణుక సోదరుడు**

రేణుక భౌతికకాయాన్ని స్వగ్రామం కడవెండి కి తీసుకొస్తాం. వీలైతే మంగళవారం లేదా బుధవారం అంత్యక్రియలు పూర్తి చేస్తాం. రేణుక తిరుపతిలో ఉన్నప్పటి నుంచే మావోయిస్టు ఉద్యమానికి ఆకర్షితురాలయ్యారు. 2004 నుంచి కుటుంబానికి దూరమయ్యారు. మధ్యలో కొన్నాళ్ల వరకు ఉత్తరాలు రాశారు. కానీ నేరుగా ఎప్పుడు కలవలేదు. రేణుక ఉద్యమంలోకి వెళ్లడానికి కడవెండి ప్రాంత నేపథ్యం కూడా ఒక కారణమని చెప్పవచ్చు. తాము ఇప్పుడు అల్వాల్ పరిధిలోని వెంకటాపురంలోని రామచంద్రయ్య కాలనీలో ఉంటున్నాం. అక్క ఎన్‌కౌంటర్ లో చనిపోయిందని తెలియగానే చత్తీస్‌గడ్‌కు వెళ్తున్నాం.. అక్కడి నుంచి కడవెండికి భౌతికకాయాన్ని తీసుకువస్తాం.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం.. నాసిరకంగా సిసి రోడ్ నిర్మాణం

### గత 20 రోజుల కింద ఒక లేయర్ పోసి వదిలేసిన వైనం

### సీసీ రోడ్డుకు నీరు లేదు నాణ్యత లేదు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం



వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ ఒకటి హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బస్ డిపో సమీపంలో గత 20 రోజుల కిందట నాలుగు లైన్ల సీసీ రోడ్డు పనులను చేపట్టారు భూమి మీదే కనీసం కవర్ కూడా వేయకుండా తూతూ మంత్రంగా నాణ్యత లేకుండా ఇసుక కంకర సిమెంట్ కలిపి పోశారు అప్పటినుండి ఇప్పటివరకు దానిని పట్టించుకున్న నాథుడు కరువయ్యాడు కనీసం సిసి రోడ్డుపై వాటర్ కూడా రోజు పోయడం లేదు 20 రోజులు గడుస్తున్నా ఎక్కడ పని అక్కడనే ఆపివేశారు ఇక్కడ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది మరి ఇదంతా జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నట్టు ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారా లేరా అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది సిసి రోడ్ వేయాలంటే కనీసం ఐదారు రోజుల్లో పని అయిపోతుంది కానీ 20 రోజులు గడుస్తున్నా పని ఎందుకు ముందు కలవడం లేదు దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ మరియు అధికారులకు ఉంది సీసీ రోడ్ల నాణ్యత విషయంలో పురపాలక సంఘం అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజల్లో గుసగుసలు వినబడుతున్నాయి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోవడం లేదు ఇకనైనా అధికారులు మేల్కొని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు సక్రమంగా నిర్మించాలని 17వ వార్డు ప్రజలు కోరుకుంటున్నారు అయితే ఈ యొక్క రోడ్డు ఇలా కొంతగ నిర్మించి వదిలి వేయడం వలన రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ప్రజలు ఎన్ని మార్లు కాంట్రాక్టు చెప్పిన అతని గడచిన పెడుతున్నాడని ప్రజలు చెప్తున్నారు ఇకనైనా అధికారులు ఏం సమాధానం చెబుతారు వేచి చూద్దాం?




## చలివేంద్రం ప్రారంభించిన సామాజిక కార్యకర్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-31వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ పక్కన యువ సంకల్ప ఫౌండేషన్ సామాజిక కార్యకర్త బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో ప్రతి సోమవారం అంగడి సంత జరుగుతుందని ఇక్కడికి చుట్టుపక్కల గ్రామంలో నుంచి రైతులు దళారులు వచ్చి కూరగాయలు విక్రయిస్తూ ఉంటారని దేశంలో ఐదు రాష్ట్రాల నుండి సుల్తానాబాద్ లో ఉండి వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు వచ్చి వారి కావాల్సిన నిత్యవసర వస్తువులు,కూరగాయలు కొనుగోలు చేస్తూ ఉంటారని వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో చల్లటి మంచినీరును ఏర్పాటు చేయడం జరిగిందని, అన్నారు. ఇది యువ సంకల్ప ఫౌండేషన్ ద్వారా ప్రతి సోమవారం అందిస్తామని తెలిపారు. అనంతరం యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మిట్టపల్లి ప్రవీణ్, లు ఫౌండేషన్ వెన్నుముక లా ముందుండి నడిపిస్తున్నాడని తన అడుగుజాడలలో నడవడం చాలా సంతోషమని ఈ ఎండాకాలం అయిపోయే వరకు ప్రతి సోమవారం తన సహకారంతో చల్లటి మంచినీరును ఇక్కడికి వస్తున్న జనాలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ కోశాధికారి, తుమ్మ వెంకటేశం ఉపాధ్యక్షులు, బొడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ ముఖ్య సలహాదారులు, ఎలాగందుల మల్లేశం, బిజెపి నాయకులు, కందునూరి కుమార్, ఫౌండేషన్ సభ్యులు శెట్టి శ్రీనివాస్, రజక సంఘం నాయకులు నిట్టూరి మైసయ్య, తొర్రికొండ సతీష్, పూసాల రామకృష్ణ, పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్: భట్టి

మధిర: రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం కాలనీలో నివాసం ఉంటున్న మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌసుద్దీన్ నివాసంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల జీవితాలను బలి కోరుతున్న కార్పొరేట్ ఆసుపత్రులు..!

**ధన దాహంతో పేద మధ్యతరగతి ప్రజలే వీరి టార్గెట్.**

**బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి..!**



వాయిస్ టుడే న్యూస్, మార్చి 31 ఘట్కేసర్ : మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం అవుశాపూర్ కు చెందిన సందీప్ గౌడ్ అనే 35 సంవత్సరాల యువకుడు కడుపునొప్పితో బాధపడుతూ ఉప్పల్ లోని సిటీ న్యూరో హాస్పిటల్ కు వెళితే బాధితుడికి సరైన అవగాహన కల్పించకుండా న్యూరో హాస్పిటల్ లో డబ్బులకు కక్కుర్తి పడి వైద్యం చేస్తున్నట్టు నటించడం వల్ల ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమాజంలో కార్పొరేట్ వైద్యం పేరుతో చేస్తున్న ఈ దోపిడీని ప్రభుత్వాలు అరికట్టకపోతే ఈ విధమైన నిర్లక్ష్యాలకు సామాన్యులు సమిధలు అవ్వడం కాయం అని,ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన అన్నారు.

## అగ్ని వీర్ కుఎంపికైన రాజేష్, అభినవ్ లకు వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా మార్చి-31వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానం లో సోమవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశేష ప్రతిభ కనబరిచి, అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ దేశరక్షణ ఉద్యోగానికి ఎంపికైన యువకులు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆరేపల్లి కి చెందిన కౌడగాని రాకేష్ , సుల్తానాబాద్ మండలం గట్టే పల్లి కి చెందిన శీలం అభినవ్ లకు శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, విశ్వబ్రాహ్మ ణుల సంఘం నాయకులు కందుకూరి ప్రకాష్ రావు, పెద్దన్న యూనివర్సిటీ అథ్లెటిక్ క్రీడాకారుడు చొప్పరి సుమన్, కొమురవెల్లి భాస్కర్, నిట్టూరి శ్రీనివాస్, ఊల్లంగుల శ్రీనివాస్, ఎలగందుల మల్లేశం, కొలిపాక రవి, పల్ల శ్రీనివాస్, పరుశరాములు, పల్ల సురేష్, నాగమల్ల ప్రశాంత్, పిడుగు పోచాలు, దర్శనాల రామచంద్రం, ఇప్పకాయల చంద్రమౌళి, సుంక వేణు, ధృడం లింగమూర్తి, కామణి వెంకన్న,స్వామి, రాజేంద్రప్రసాద్, ఎలిగేటి రమేష్, సూర శ్యామ్, కల్వల వెంకటేష్, వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెంగిచెర్లలో మున్నూరు కాపు ఉగాది సంబరాలు

వాయిస్ టుడే న్యూస్, మర్చి 31 బోడుప్పల్ : ఉగాది పర్వదినం పురస్కరించుకొని శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల లో సంబరాలు జరుపుకున్నారు. ఐక్యతతో మహోత్సవానికి విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. మునుముందు కూడా ఇలాగే ఐక్యమత్యంగా ఉండి రాబోయే రోజులలో మరిన్ని నూతన కార్యక్రమాలు మనమందరం జరుపుకోవాలని మహోత్సవానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు అని చెంగిచెర్ల మున్నూరు కాపు అధ్యక్షులు పిల్లీ శ్రీకాంత్ పటేల్, ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్యాంసుందర్ పటేల్, కోశాధికారి దుంపల హరినాథ్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తున్న కేంద్ర ప్రభుత్వం: ఆశీఫ్ పాషా

పాలేరు, మార్చి 31 (వాయిస్ టుడే ): రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించే ప్రయత్నం చేస్తుందని,ఇది మత స్వేచ్ఛకు విరుద్ధమని ఆశీఫ్ పాషా పేర్కొన్నారు. సోమవారం పాలేరు నుండి కూసుమంచి మండల కేంద్రం వరకు ముస్లింలు బారీ ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కూసుమంచి బస్టాండ్ సెంటర్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రం వక్ఫ్ బిల్లు సవరణ పేరుతో వక్ఫ్ ఆస్తుల పై కన్నేయ్యడాన్ని నిరసిస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ముస్లింలు నిరసన కార్యక్రమాలకు చేపట్టడం జరిగిందని,దానిలో భాగంగా నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ముస్లింల పట్ల వివక్ష చూపిస్తుందని, సబ్ కా సాత్ -సబ్ కా వికాస్ అనేది కేవలం నినాదంకే పరిమితమైందని విమర్శించారు. ముస్లింల పట్ల వివక్ష చూపిస్తుందని ఆరోపించారు. ముస్లింలపట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం తగదని హితవుపలికారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్‌లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

### ముస్లిం స్నేహితుల నివాసాలకు వెళ్ళి ఆప్యాయంగా గడిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 1 హుస్నాబాద్ ప్రతినిధి బీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు రంజాన్ పర్వదినాన్ని పరిస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఎండి హాసన్ , హుస్నాబాద్ 10 టీవీ రిపోర్టర్ సాజిద్ ,ఉపాధ్యాయుడు సర్దార్ నివాసాలకు వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వారికి స్వీట్లు తినిపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు.. రంజాన్ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వారి ఇళ్ళకి రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికైన ఎస్ఐకి సన్మానం

గుడిహత్నూర్,మార్చి 31(వాయిస్ టుడే): ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాల్లో ప్రతిభ కనబర్చి డీఎస్పీగా ఎంపికైన అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ ఎస్సై కర%శీ%డే మహేందర్ ను సామజిక సేవకులు రత్న సాన్వి వెల్ఫేర్ సోసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు కలిసి శుభాకాంక్షలు తెలిపి అంబేద్కర్ ఫొటో బహుకరించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్బంగా సత్యరాజ్ మాట్లాడుతూ పట్టుదల, ఏకాగ్రతే వారధిగా ఉద్యోగ సాగించి లక్ష్యాన్ని సాధించిన ఎస్సై కరండే మహేందర్ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పట్టు వదలని ప్రయత్నంతోనే గెలుపు దరి చేరుతుందని నిరుపించారాని అన్నారు.2017 లో ఎస్జిటి ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించి, తన ప్రతిభతో ఎస్ఐగా,నేడు డీఎస్పీగా ఎంపిక కావడం సంతోష కరమని అన్నారు.ఈ సందర్బంగా గ్రూప్ 1 ప్రిపేరేషన్లో తమ అనుభవాలను ఎస్సై వారితో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అమరేశ్వర్, సతీష్, రాహుల్, గణేష్, అశోక్,ఓం కుమార్, చంద్ర శేఖర్ పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో రంజాన్.. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్ మార్చి 31 (వాయిస్ టుడే): పవిత్ర రంజాన్ పర్వదినాన్ని రామకృష్ణాపూర్ పట్టణంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నియోజకవర్గం లో ప్రత్యేక నిధులు కేటాయించి ఈద్గా, దర్గాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డ్ రద్దు కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంటులో మాట్లాడడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలు రంజాన్ పండుగ విశిష్టతను తెలియజేసి ప్రత్యేక నమాజ్ నిర్వహించారు.ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.